# జీవన సంధ్యా సమయంలో........

అమ్మ తినిపించే ముద్దలతో మానవజీవనం ఈ భూమిపై ప్రారంభం. అమ్మలాలన, అమ్మ ప్రేమ, అమ్మతో దోబూచులాట, ఇలా ఇలా ప్రేమ, మమతలతో ఒడి ఒడి నడకలు, నాన్న, అమ్మ, అన్నలతో తదుపరి తమ్ముడు, చెల్లెలతో జీవన ప్రేమగతులలో జీవనం. ఆ తదుపరి గురువుల శిక్షణలో విద్యాభ్యాసం. దానితోపాటు, ప్రపంచం, మానవుల మానసిక స్థితిని అర్థం చేసుకోవడం. ఆ తదుపరి జీవన పోరాటం ఆరంభం బ్రతుకు బండి లాగడం ప్రారంభం. మరికొన్ని క్రొత్త బంధాలు జీవిత భాగస్వామి, సంతానం పేరుతో నూతన బంధాలు, ఏజన్మ బంధంలో తెలియదుగాని అవి అన్ని ఈ జన్మలో అతి గట్టిగా వెనవేసుకొంటాయి. అందచందాలు ఆహ్లాదకరమైన వాతావరణం, చూస్తుండగానే జీవితపు చరమాంకం ప్రారంభం. అప్పటికి జీవిత జీవన సూర్యుడు అస్తమ సమయం ప్రారంభం. ఈ సంధ్యాసమయంలో జీవితపు జీవన పుస్తకంలోని జ్ఞాపకాల పుటలు, ఎవరికి ఎవరు? అనే ఆలోచన ప్రారంభం. శారీరక, మానసిక కోరికలన్నీ పూర్తయిపోతాయి. తీపి జ్ఞాపకాలు, చేదు స్మృతులతో మనసు నిండిపోతుంది. దైవంవైపు మనసు తహతహ. అప్పుడే జీవితం అయిపోయిందా! ఎంతలో ఎంత వింత, అబ్బిగాడు వచ్చి 'తాత, అవ్వ' అని పిలుస్తాడు అనే మాటలతో ఒక్కసారి స్పృహలోకి వచ్చి అవును ఈ అవ్వ తన యవ్వనంలో నా జీవితంలోకి అడుగు పెట్టింది. తన యవ్వన పంటను నాకిచ్చింది. నేను ప్రతిగా సంతానాన్ని కల్గించాను. అవసరాలను తీర్చుచూ ఇన్నేళ్ళు సేవ చేసింది. వాస్తవానికి ఆ ముసలిపడతికే నేను చాలా ఋణపడిపోయాను. వచ్చే జన్మంటూ వుంటే ఆ జన్మలో ఆ ముసలి పడతికి నేను ఋణం తప్పక తీర్చుకొంటాను. నాకంటే చిన్నది కనుక నా ఆశీస్సులు తప్పక యిస్తాను. సంసార పోరాటంలో ఎన్నో అలజడులు. ఎన్నెన్నో సునామీలు అయినా మా బంధం తెగలేదు. నన్నే అంటిపెట్టుకుని ఉంది. వాళ్ళ అమ్మ, నాన్న అందరూ కాలం చేసారు. నన్నే నమ్ముకొని జీవించింది. నేనేమిచ్చి ఋణం తీర్చుకోగలను. అబ్బిగాడు, బుజ్జమ్మలు అవ్వని నడిపిస్తారు. అవును వాళ్ళకి అవ్వ అంటే ప్రాణం. వారి ప్రేమే అవ్వకి కొండంత ఆస్తి. 'శతమానం భవతి శతాయువుభవతి' అని మనసు పొరలలో వినిపిస్తున్న మాటలతో మోమోపై ఆనంద భాష్పాలతో..................

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key